

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 10 సెప్టెంబర్ 2025 8 పేజీలు

### "నా గొడవ" లో ప్రజా సమస్యలపై

# అక్షరాయుధం

## - కాళోజి తెలంగాణ స్వాప్నికుడు యోధుడు

## - ఆయన రచనలు ప్రజా చైతన్యానికి నాంది

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బయట వ్యక్తి తెలంగాణకు ద్రోహం చేస్తే పొలిమేర వరకు తరిమి కొట్టాలని తెలంగాణ వాడు ద్రోహం చేస్తే వంద అడుగుల లోతు పాతిపెట్టాలని ప్రజాకవి కాళోజి నారాయణరావు పిలుపు ఇచ్చారని ఆయన ఆరు భాషలలో పండితుడని తెలంగాణ పోరాటయోధులు స్వరాష్ట్ర స్వాప్నికుడు అని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చెప్పారు. నా గొడవ పుస్తకంతో ప్రజా సమస్యలపై అక్షరాయుధం చేశాడన్నారు. కాళోజీకి ఆరు భాషల్లో (మిగతా 2లో)





### విద్యా రంగంలో జిల్లాను

# అగ్రభాగాన నిలుపుదాం

## - గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిలుపు

## - పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

## - జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి సమాజంలో మరేదీ లేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ నిజామాబాద్ జిల్లాను విద్యా రంగంలో అగ్రభాగాన నిలుపుదామని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవగా, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టిన మీదట, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన 40 మంది ఉపాధ్యాయులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలు, జ్ఞాపికలను (మిగతా 2లో)



### వరద నష్టం పనులను

# యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి



## - అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

## - వరద బాధితులకు పరామర్శ

**సూర్య లింగంపేట్**

యుద్ధ ప్రాతిపదికన వరద నష్టం పనులను చేపట్టాలని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అధికారులను ఆదేశించారు.మంగళవారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్, పోతాయిపల్లి, కన్నాపూర్, గ్రామాలను పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంటలు, చెరువులు, పంట పొలాలు, రోడ్లు, దెబ్బతిన్న గృహాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదతో నష్టపోయిన పోల్కంపేట్ చౌదరి చెరువు,టేకుల చెరువు, ఇతర చెరువులు, కుంటలు, రోడ్లు, పంట నష్టం, గృహాలు దెబ్బ తిన్న విషయంలో (మిగతా 2లో)

# రైల్వే అండర్ బ్రిడ్జితో అవస్థలు..



## - సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు..

**సూర్య- నవీపేట్**

మండలంలో గల నాగేపూర్ గ్రామ శివారులో నిర్మించిన అండర్ బ్రిడ్జి(186) నుంచి రాకపోకలు సాగించేందుకు మూడు గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం బయటకు (మిగతా 2లో)


# విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**నిజామాబాద్ జిల్లా**

◆నిజామాబాద్ రూరల్ ◆ఇందల్వాయి ◆ఎడపల్లి ◆జక్రాన్‌పల్లి ◆డిచ్‌పల్లి ◆ముప్కల్ ◆ధర్పల్లి ◆నందిపేట్ ◆నిజామాబాద్ అర్బన్ ◆రుద్రూర్ ◆మెండోరా ◆సిరికొండ ◆ఆలూరు ◆వర్ని ◆కోటగిరి

**కామారెడ్డి జిల్లా**

◆ బిచ్కుంద ◆ జుక్కల్ ◆మద్నూర్ ◆మాచారెడ్డి ◆డోంగ్లీ ◆గాంధారి ◆రామారెడ్డి ◆దోమకొండ ◆తాడ్వాయి

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

సెల్: 94929 83400

# విద్యా రంగంలో జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం

**(మొదటి పేజి తరువాయి)**

బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రభుత్వ బడులలో చదివే పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే బృహత్ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ ఆదర్శ పాటశాల కమిటీల ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పరుస్తున్నారని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర బడ్జెట్లో 10 శాతం వరకు నిధులు రూ. 22 వేల కోట్లను విద్యా రంగానికి కేటాయించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, మౌలిక వసతుల పెంపు, కొత్త డైట్ మెనూ అమలు వంటి చర్యల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని అన్నారు. దీనిని గుర్తించిన అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడులలలో చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారని, అన్ని పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ప్రభుత్వ బడులలో ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు ప్రీ-స్కూల్స్ ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. మార్కులు, ర్యాంకుల ప్రాతిపదికన కాకుండా దేశానికి భావిభారత పౌరులను అందించే సంకల్పంతో విద్యార్థులకు ఆయా సబ్జెక్టులతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, ధ్యానం, యోగా వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సులభంగా విద్యార్థులు ఆకళింపు చేసుకునే రీతిలో ఆధునిక పద్ధతుల్లో బోధన చేయాలని హితవు పలికారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక విద్యను అందిస్తూ, విద్యా శాఖ ఔన్నత్యాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని సూచించారు. సమాజ ప్రగతి, నడవడిక ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందని, దీనిని గుర్తెరిగి ప్రతి ఉపాధ్యాయుడు తమ విధులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని అన్నారు. జిల్లాలో విద్యా రంగం పనితీరు ఎంతో సంతృప్తికరంగా ఉందని, ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ బడులు పోటీ పడుతున్నాయని ప్రశంసించారు. అయితే, గతేడాది సాధించిన ఫలితాల కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు నమోదు చేసేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, వార్షిక పరీక్షలకు కనీసం ఆరు మాసాల ముందు నుండే నిర్దిష్ట ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ బడులలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, క్రీడా మైదానాలు, సరిపడా తరగతి గదులు, ఆహ్లాదకర వాతావరణం, అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇంకనూ అవసరమైన బడులలో వసతుల మెరుగు కోసం ప్రభుత్వం జిల్లాకు రూ. 42 కోట్ల నిధులను కేటాయించిందని, సదుపాయాల కల్పన కోసం వీటిని వెచ్చిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులపై, చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ట్రిపుల్ ఐ.టీ, ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలలో ప్రవేశాలు పొందేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, అందుకే ప్రభుత్వం విద్యా హక్కుకు చట్టబద్ధత కల్పించిందని గుర్తు చేశారు. విద్యారంగంతోనే సమాజ ప్రగతి, అన్ని రంగాల అభివృద్ధి ఆధారపడి ఉంటాయని అన్నారు. దీనిని గుర్తిస్తూ, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మారుతున్న సామాజిక పరిస్థితులు, అధునాతన శాస్త్ర, సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త పద్ధతుల్లో విద్యను బోధించేలా ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు నిత్య విద్యార్థిగా కృషి చేయాలని అన్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్), సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందింపజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు టి.హరిచరణ్, టి.సురేష్ కుమార్, డి.రవీందర్, సి.హెచ్.రాంప్రసాద్, స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు జి.రాజశేఖర్, ఎస్.మల్లేష్, బి.శ్రీనివాస్ రాజు, ఓ.శ్రీనివాస్, ఎం.ప్రశాంత్ కుమార్, ఎన్.శ్రీనివాస్, పి.గణేష్, హెచ్.స్రవంతి, సయ్యద్ అబ్దుల్ నయీం, పి.గంగాధర్, ఎం.సుజాత, ఏ.లక్ష్మీనారాయణ, టి.సాయిలు, ఏ.స్వప్న, ఎస్జీటీలు, పీ.ఈ.టీలు బి.శివకుమార్, పెద్ది రమణ, షేక్ అబ్దుల్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నంబి శ్రీనివాస్, ఎన్.విజయలక్ష్మి, ఏ.రాజు, వి.సునీత, టి.వెంకటేశ్వర్లు, వై.శ్రుతిమ, అల్తాపుద్దీన్ పర్వేజ్, డి.నరేంద్రశేఖర్, స్పెషల్ అవార్డ్స్ విభాగంలో సి.హెచ్.శంకర్, టి.సాయన్న, ఎండీ.హఫీజుద్దీన్, ఆదిల్ అహ్మద్, నెల్ల శ్రీనివాస్, జి.కిషన్, ఎస్.శ్రీనివాస్, డీ.సునీత, కె.సుజాత, ఏ.రమేశ్ లను ఘనంగా సత్కరించారు. సీతయ్య, నాగజ్యోతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## "నా గొడవ" లో ప్రజా సమస్యలపై అక్షరాయుధం

**(మొదటి పేజి తరువాయి)**

పట్టు ఉందని తెలుగు ఉర్దూ హిందీ ఇంగ్లీష్ మరాఠీ కన్నడలో మంచి పట్టు ఉందన్నారు. తెలంగాణ కోసం అహర్నిశలు పోరాటం చేశారని ప్రజా సమస్యలపై అక్షరాయుధం చేశాడని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. కాళోజి రచనలు ప్రజా సమస్యలకు వికాసానికి దిక్సూచి అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సాహిత్య వర్గ ప్రతినిధులు మాట్లాడుతూ "కాళోజి తన కవిత్వంతో ప్రజల కష్టాలు, ఆశలు, ఆకాంక్షలకు స్వరమిచ్చారు. ఆయన రచనలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. నా గొడవ పుస్తకంతో ప్రజా సమస్యలపై అక్షరాయుధం చేశారని కలెక్టర్ కీర్తించారు. కాళోజి నారాయణరావు తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో అగ్రగణ్యులు. ఆయన రచనల్లో సమాజంలోని సమస్యలు ప్రతిఫలించాయి. ప్రజల కోసం, తెలుగు సాహిత్యం కోసం చేసిన కృషి చిరస్మరణీయం" అని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ జయరాజ్ అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, సాహితీ మిత్రులు, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య,నాగభూషణం, ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు జిల్లా విజయానంద్,గంగారాం, నాగరాజు, నరేష్, పవన్ అశ్వక్, జిల్లా అధికారులు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరద నష్టం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

**(మొదటి పేజి తరువాయి)**

ఇప్పటికె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వర్షం నష్టం నివేదికను అందజేశామన్నారు.వర్షం నష్టం పనులన్నీ పూర్తి చేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రజలకు సరైన నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. పోల్కంపేట్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ గౌడ్ బైక్ పై వెళ్తూ పంట నష్టం రోడ్ల పరిశీలించారు.చౌదరి చెరువును గుంతలు రాళ్లతో ఉండడం వలన అక్కడికి వెళ్లలేక పోయారు. మత్తడికట్ట, చీతు ఓర్రె పూర్తిగా దెబ్బతిని భారీ నష్టం జరిగింది.100 సంవత్సరాల చౌదరి చెరువు కట్ట తెగిపోయి ఆయకట్ట కింది రైతుల భూములన్ని ఇసుక మేటలు పెట్టి చెరువులో నీళ్లు అన్ని వెళ్లిపోయి భారీ నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. చౌదరి చెరువు ఫోన్లో ఇరిగేషన్ సీఈఓతో మాట్లాడారు.పోల్కంపేట్ చౌదరి చెరువుకు 10 కోట్ల రూపాయలు మంజూరైనాయని పనులన్ని త్వరలోనే యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులు ఆదేశించారు.వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,ఎల్లారెడ్డి ఎఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి,ఆర్డీవో పార్థసింహారెడ్డి, తహసిల్దార్ సురేష్,ఎంపీడీవో నరేష్,వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, మనిగిరి నాగరాజు,నాయకులు గోకుల్ సాయిరాం యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సాజిద్ ఖాన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్వక్,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు,రైతులు పోల్కంపేట్ కాంగ్రెస్ నాయకులు మాసుల కృష్ణమూర్తి, సాయిబాబా,బండారి సంజీవరెడ్డి,తలారి శ్రీను, కార్యకర్తలు రైతులు ఉన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జితో అవస్థలు..

**(మొదటి పేజి తరువాయి)**

వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడ రైల్వే గేటు ఉండేది రాకపోకలు సులభతరం చేసేందుకు అండర్ బ్రిడ్జి నిర్మించారు. కానీ వానకాలం వస్తే చాలు ప్రయాణికులు అండర్ బ్రిడ్జి దాటాలంటే జంకుతున్నారు. చిన్న చిన్న వర్షాలకు నీరు చేరి నీరు బయటకు వెళ్లే మార్గం లేక నిలిచిపోవడంతో వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అండర్ బ్రిడ్జి నిర్మాణం తర్వాత సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాంపూర్, ఫతేనగర్, ఎల్ కె ఫారం గ్రామాలకు వెళ్లాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో నాగేపూర్ మీదుగా అండర్ బ్రిడ్జి నుంచి ప్రయాణించాల్సి వస్తుంది. బ్రిడ్జి ప్రాంగణంలో నిత్యం మోకాళ్ళ లోతు నీరు నిలిచి ఉండడంతో వాహనాలు ముందుకు సాగలేక రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది. ప్రయాణికులు ప్రమాదపు అంచున ప్రయాణం చేస్తున్నారు. పిల్లాపాపలతో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి అవస్థలు తప్పడం లేదు. ఆ నీటిలో విష సర్పాలు, కీటకాలు నివాసం ఉండడంతో వ్యవసాయ పనులు నిమిత్తం పొలాల్లోకి వెళ్లే రైతులు నీటిలో నుండి నడవడానికి భయపడుతున్నారు. మూడు గ్రామాల ప్రజలు, విద్యార్థులు వ్యవసాయదారుల రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. మూడు గ్రామాల ప్రజలతో పాటు విద్యార్థులు, వాహనదారులు, వ్యవసాయదారుల సౌకర్యార్థం వీలైనంత త్వరగా వర్షాకాలంలో నీరు నిలిచిపోకుండా అవసరమైన చర్యలు తీసుకొని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. లేదంటే మళ్లీ యధావిధిగా రైల్వే గేటును ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

## ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కింద లబ్ధిదారులను గుర్తించాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి 24




అర్హులైన గిరిజన పోడు పటాదారులకు సాగునీరు అందించేందుకు ప్రభు త్వం ఇందిర సౌర గిరి జల వికాసం పథకం ద్వారా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా గుర్తించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన గిరి జల వికాసం పథకం అమలుపై జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ పథకం అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని 15 మండలాలలో పోడు భూములలో పంటలు సాగు చేసుకుం టున్న 5009 మందికి 10,172 ఎకరాలకు సంబంధించి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద పట్టాలు అందిం చడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన పోడు భూములలో సాగు నీటి వసతి కల్పన కోసం సౌర గిరి జల వికాసం పథకం కింద దశల వారీగా లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుం దని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తొలి దశ లబ్దిదారుల ఎంపిక కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సౌర గిరి జల వికాసం పథకం గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పథకం పక్కాగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.ఎఫ్.ఓ వికాస్ మీనా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి

**- కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ తన కవిత్వం ద్వారా సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన రచనలు,ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయి.కాళోజీ ఆలోచనలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయి.యువత ఆయన స్ఫూర్తిని తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని పేర్కొన్నారు. అలాగే కాళోజీ సాధారణ ప్రజల సమస్యలను అక్షరాల రూపంలో ప్రతిబింబించారని,అణగారిన వర్గాల కష్టాలను వెలుగులోకి తెచ్చారని తెలిపారు.ఆయన కవిత్వం ఎల్లప్పుడూ ప్రజల హృదయాలలో నిలిచిపోతుందని, తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎస్పీ అభిప్రాయపడ్డారు.తెలంగాణ భాషా పరిరక్షణకు, ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని ఎస్పీ కీర్తించారు.భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన కాళోజీ స్ఫూర్తి ప్రజలను ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కే.నర్సింహారెడ్డి,ఆర్ఐలు, డిపిఓ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరద ప్రభావంతో దెబ్బతిన్న పనుల పునరుద్ధరణ కొరకు 10 కోట్లు విడుదల

## - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వరద ప్రభావంతో దెబ్బతిన్న పనుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం విడుదల చేసిన 10 కోట్ల రూపాయలతో చేపట్టిన అత్యవసర పనులను నాణ్యతతో వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి వరద అనంతరం చేపట్టిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంభవించిన అధిక వరద అనంతరం దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయలను విడుదల చేసిందని ఈ నిధుల నుండి ఇప్పటికే 7 కోట్ల 07 లక్షల రూపాయలను ఆర్ అండ్ బి పంచాయతి రాజ్ మరియు జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మరియు బిచ్కుంద మున్సిపాలిటీలలో వరద ప్రభావిత పనుల పునరుద్ధరణ కోసం కేటాయించి పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. మిగిలిన 2



కోట్ల 93 లక్షల రూపాయలతో ఇరిగేషన్ మరియు ఇతర పనులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో చేపట్టిన పనులను నాణ్యతతో మరియు వేగంగా చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అలాగే జిల్లాలో దెబ్బతిన్న 1574 గృహాలలో 1566 ఇళ్లకు నష్టపరిహారంగా 71 లక్షల 95 వేల రూపాయలను అందించడం జరిగిందని, జిల్లాలో చనిపోయిన 89 పశువులకు మరియు 870 కోళ్లకు నష్టపరిహారం అందించేందుకు 28 లక్షల 78,000 ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వే ద్వారా 17700 ఎకరాల్లో పంట నష్టాన్ని మరియు 108 ఎకరాల్లో ఇసుక మేటలను గుర్తించడం జరిగిందని ఈ సర్వే ఇంకా కొనసాగుతున్నందున పూర్తిగా సర్వే నిర్వహించి తుది నివేదికలు వచ్చిన తర్వాత ప్రభుత్వానికి నష్టపరిహారం కోసం పంపడం జరుగుతుంది అని తెలిపారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని శాశ్వత నిర్మాణాలు చేపట్టేందుకు అన్ని శాఖల వారీగా ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలలో ప్రభుత్వ స్థలాలలో ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, వరద బాధితులకు వివిధ స్వచ్ఛంద సంస్థలు అందజేస్తున్న రిలీఫ్ కిట్లను సక్రమంగా పంపిణీ చేసినందుకు ఆర్డీవోలు పరిరక్షించాలని అన్నారు. రానున్న రెండు రోజులు మళ్లీ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థసింహారెడ్డి, సిఈ ఇరిగేషన్ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్ మండలానికి జిపిఓల కేటాయింపు

**సూర్య వేల్పూర్**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెవెన్యూ వ్యవస్థను మెరుగుపరచడానికి అలాగే గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి గాను జిపిఓ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో వేల్పూర్ మండలానికి జిపిఓల ను కేటాయించారు. కేటాయింపులో భాగంగా జి పి ఓ లు వేల్పూర్ తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి రిపోర్ట్ చేశారు. గతంలో విఆర్ఓ వీఆర్ఏ వ్యవస్థను అప్పటి ప్రభుత్వం రద్దుచేసి వారిని వేరే శాఖాల్లోకి పంపించడం జరిగింది అప్పటినుండి గ్రామాల్లో రెవెన్యూ సమస్యలను చెప్పుకోవడానికి అనుసంధానకర్తలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం జిపిఓ వ్యవస్థను తీసుకువచ్చి ఒక్కో గ్రామానికి జిపిఓ లను కేటాయించి నియామక పత్రాలను అందజేసింది ఇందులో భాగంగా వేల్పూర్ మండలానికి మొదటి క్లస్టర్ కు పరకాల కిషన్ గౌడ్, కు వేల్పూర్ రెండవ క్లస్టర్ కు సంగం గంగాధర్ ను కేటాయించగా, లక్కోరాకు వినోద్ కుమార్ , వాడి గ్రామానికి డి మోహన్, పచ్చల నడుకుడా మొదటి క్లస్టర్ కు కిషన్, రెండవ క్లస్టర్ కు బద్దం నవీను, కేటాయించారు.జాన్కంపేట్ కు సుంకరి గంగాధర్, కుకునూరు ఎస్ ప్రవీణ్ ,అంకాపూర్ పోచంపల్లి అబ్బ గంగాధర్ ,పడగల్ మొదటి క్లస్టర్ కు అయిత నరేందర్, రెండవ క్లస్టర్ కు బండి గంగాధర్ ను కేటాయించారు. అక్లూర్ గ్రామానికి పోలాస శ్వేత, రామన్నపేటకు తాళ్ల మధుసూదన్ ,మోతే గ్రామానికి లొక్కిడి హరిచరణ్, కేటాయించగా వీరు తాసిల్దార్ కార్యాలయంలో రిపోర్ట్ చేసి వారి స్థానంలో నియమితులైనట్లు తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు.

# సబ్ కలెక్టర్కు ధన్యవాదాలు తెలిపిన మాజీ కౌన్సిలర్

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ 13వ వార్డులో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని మాజీ కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ ఇటీవల సబ్ కలెక్టర్ కిరణ్మయి కి విన్నవించారు.బాన్సువాడ పట్టణంలోని 13వ వార్డులో అసంపూర్తిగా ఉన్న సిమెంట్ రోడ్డు డ్రైనేజ్ వెంటనే పూర్తి చేయాలని, ప్రజల సౌకర్యార్థం తక్షణమే చర్యలు తీసుకోవాలని గతంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులకు పనులను ప్రారంభిం చేందుకు ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా, పనులు ప్రారంభానికి సహకరించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి ,మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు బాడీ శ్రీనివాస్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వరదల్లో కొట్టుకుపోయిన హౌసింగ్ బోర్డ్ స్మశాన వాటిక రోడ్డును పట్టించుకోని అధికారులు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా బృందం హౌసింగ్ బోర్డ్ స్మశానవాటిక రోడ్డునూ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ మొన్నటి వరదల్లో కామారెడ్డి హౌసింగ్ బోర్డ్ కు సంబంధించిన స్మశాన వాటిక రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయిందని కనీసం రోడ్ వెంబడ ఒక్కరు నడిచే స్థలం కూడా లేకుండా వరదల ఉధృతికి ధ్వంసమైందన్నారు. జిల్లా అధికారులు ఏ ఒక్కరు ఇటువైపు వచ్చిన పాపన పోలేదని కనీసం తాత్కాలిక రోడ్డును నిర్మించలేదని విమర్శించారు. ఇదే కాకుండా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా చెరువులో కుంటలు తెగిపోయి రోడ్లన్నీ ధ్వంసం అయినప్పటికీ ఇంకా అనేక గ్రామాల్లో కనీసం మొరం మట్టి వేయలేదని రాకపోకలు లేక రైతులు గ్రామాల్లో ప్రజలు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు సందర్శించి ప్రభుత్వ ఉన్నత అధికారులకు గాని ప్రభుత్వాన్ని గాని నివేదిక అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రధానంగా కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ తమకేమీ పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నాడన్నారు. కాబట్టి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు మూదం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ మేళా

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరాసి మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన ఉపకరణాలు ప్రదర్శించారు. అనంతరం మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి ఎఫ్ ఎల్ ఎన్ మేళాను తిలకించి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి పేట్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని, ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపు కోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో వరద బాధితులకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సహాయం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




గత 15 రోజులుగా భారీ వర్షాలతో వరదలతో అతలాకుతలమైన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో వరద ముంపుకు గురి అవ్వడంతో బాధితులకు అండగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కామారెడ్డి ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వరద ప్రభావితుల కోసం సహాయక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది బాధితులకు రూ.6 లక్షల విలువైన కిరాణా సరుకులు, ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-D గవర్నర్ లయన్ అమర్నాథ్ , కామారె డ్డి ఆర్డీవో వీణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీడీజీ లయన్ వి.టి. రాజ్‌కుమార్ , కామారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ ప్రవీణ్ కుమార్ గుండెల్లి, వివేకానంద లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ దేవీచంద్, సదాశివనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ నర్సారెడ్డి, జిల్లా బృంద సభ్యులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.ఈ విషయాన్ని కామారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ ప్రవీణ్ కుమార్ గుండెల్లి మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరద ప్రభావిత ప్రాంతాల బాధితులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీ చౌరస్తా వద్ద మంగళవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల సౌలభ్యం కోసం జీఎస్టీ స్లాబులను తగ్గించడం వల్ల పేద మధ్యతరగతి వారికి ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అతేల్లి తిరుమలేష్,పొన్నాల రంజిత్,ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిగారి రమేష్ రెడ్డి, బండిరాములు,మోర్చా అధ్యక్షులు చిన్నోళ్ల శంకర్,జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి, వినయ్,బల్యాల నరసింహులు, నర్సారెడ్డి,రాజు,ఏక్ నాథ్,బాల్ లింగం, వెంకట్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# 5వ రాష్ట్రస్థాయి క్రీడల్లో ఈ ఎం ఆర్ ఎస్ - ఇందల్వాయి బాలికల ప్రతిభ

**సూర్య మోపాల్**

ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల (ఈఎంఆర్ ఎస్)ఇందల్వాయికి చెందిన విద్యార్థినులు పలు క్రీడల్లో విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ తెలియజేశారు. ఈ నెల 6, 7, 8 తేదీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా టీజీ ఈ ఎం ఆర్ ఎస్ - మరిమడ్లలో 5వ రాష్ట్రస్థాయి క్రీడలు ఘన జరిగాయి.ఈ క్రీడా పోటీలు తెలంగాణ రాష్ట్రంలోని 23 ఏకలవ్య పాఠశాలలకు చెందిన విద్యార్థినుల మధ్య నిర్వహించారు. అండర్-19,వాలీబాల్ విభాగంలో ఈఎంఆర్ఎస్ - ఇందల్వాయి విద్యార్థినులు ( జి. కృష్ణవేణి, బి.పూజ,ఆర్. అఖిల,పి.సంగీత,ఆర్. వైష్ణవి, ఎ.వాణి) ప్రథమ స్థానంలో నిలిచి విన్నర్ ట్రోఫీని అందుకున్నారు.ఈ బృందం నేషనల్ కు సెలెక్ట్ అయ్యింది.అలాగే ఖో-ఖో లో రన్నరప్ గా విద్యార్థినులు (ఎల్. సౌందర్య,సావిత్రి,సింధు, బిందు,అమూల్య, అక్షయ,సోనియా, సరస్వతి, అపూర్వ)నిలిచారు.వీరిని పాఠశాల ప్రధానాచార్యులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. బాక్సింగ్ అండర్-19లో కె. తేజశ్విని,కె.హారిక



ప్రథమ,ద్వితీయ స్థానం, బాక్సింగ్ అండర్ - 14లో ఎం.షణ్ముఖ ప్రియ ప్రథమ స్థానం,అలాగే జూడో అండర్ -19 విభాగంలో కె. హారిక, కె.తేజశ్విని ప్రథమ,తృతీయ స్థానం, జూడో అండర్ - 14లో డి. ప్రసన్న,వి.అర్చన తృతీయ స్థానాలు,రెజ్లింగ్ అండర్ - 19లో కె.హారిక, పి. శిరీష ప్రథమ, ద్వితీయ స్థానాలు,రెజ్లింగ్ అండర్ - 14లో బి.మాధవి తృతీయ స్థానం,వెయిట్ లిఫ్టింగ్ అండర్-19లో కె. సోని,కె.హారిక, ద్వితీయ స్థానాలు,పి.శిరీష,కె. తేజశ్విని తృతీయ స్థానాలు,టైక్వాండో అండర్ - 14లో ఎల్. నిత్య,ఎల్.సౌందర్యలు ప్రథమ, ద్వితీయ స్థానాలు, అండర్ - 19లో ఆర్. రజిత తృతీయ స్థానం, షార్ట్ పుట్ అండర్ 19లో జి.కృష్ణవేణి తృతీయ స్థానం,డిస్కస్ త్రో అండర్ - 14లో ఎస్.బిందు తృతీయ స్థానం,లాంగ్ జంప్ అండర్ - 14లో ఆర్. శృతి తృతీయ స్థానం, 4 x100 రీలే అండర్ 19లో జి. కృష్ణవేణి,జె.అశ్విత, బి. శ్రవంతి,టి.సోనియా ప్రథమ స్థానాలు, యోగ అండర్ - 14లో పి.ప్రవలిక ద్వితీయస్థానం సాధించారు.ఈ క్రీడల్లో బంగారు పథకాలు 09, వెండి పథకాలు 06,రజత పథకాలు 10 సాధించారు. ఈ క్రీడల్లో పాఠశాల వివిధ తరగతుల నుండి 54 మంది బాలికలు పాల్గొన్నారని తెలియజేశారు.ఈ ఘన విజయాలను సాధించిన వాళ్లందరినీ ప్రిన్సిపల్ రమేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించడమే కాకుండా మన పాఠశాలలో ఎల్లవేలలా క్రీడలకు ప్రాధాన్యత ఉంటుందని, మరిన్ని పథకాలను సాధించాలని విద్యార్థినులను ప్రోత్సహించారు.ఈ విజయాలను సాధించడంలో ముఖ్య పాత్ర పోషించిన పిఇటి టీచర్లు దివ్య, రోహిత్ లను ప్రిన్సిపల్ అభినందించారు.

## ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య రెంజల్**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని మీకోసం మేము సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. మంగళవారం పాఠశాలలోని ప్రైమరీ మరియు ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను పూల మాల, శాలువ, బహుమతులతో వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మణ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోనే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులకు జ్ఞానంతో వెలుగులు నింపడం జరుగుతుందని, విద్య తోనే దేశ ఆర్థిక అభివృద్ధి, విద్యార్థి యొక్క భవిష్యత్తు బంగారు బాటలు వేయటం కొరకు ఉపాధ్యాయులు ఎంతో కీలకపాత్ర వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు మహేందర్ రెడ్డి, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిహెచ్ బాబన్న, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న యాదవ్, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళోజి తెలంగాణ యాస, మాండలికానికి పెద్దపీట వేశారు.

**సూర్య నసురుల్లాబాద్**



బాన్సువాడ ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగం, ఐక్యూఏసీ, ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఐ.గంగాధ ర్అధ్యక్షత వహించారు.కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూల మాల వేసినివాళులర్పించారు.కాళోజీ స్వాతంత్ర్య సమర యోధుడిగానే కాకుండా తెలంగాణ యాసకు, మాండ లికాలకు పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతి రేకంగా పోరాడినందుకు జైలు శిక్ష అనుభ వించడమే కాక,వరంగల్ నగర బహిష్కర ణను కూడా ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.కార్యక్రమంలో తెలుగు విభాగా ధిపతి గోపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేట ర్ వినయ్ కుమార్,ఎన్ సీసీ అధికారి కృష్ణ, ఎన్ఎస్ఎస్ అధికారులు పి. శ్రీనివాస్, రాజేష్, అనిత, అధ్యాపకులు శంకర్రావు,బట్టు విటల్, శేఖర్, సుధాకర్ రెడ్డి, వినోషన్, మనోహర్ పాల్గొన్నారు.

## సిర్పూర్ పాఠశాలకు రూ. లక్ష విరాళం

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం సిర్పూర్ జడ్పిఎచ్ఎస్ హైదరాబాద్ లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి 320డి ప్రతినిధులు సుజాత, సూర్యారాజ్ రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని దాతల నుంచి పొందిన విరాళాన్ని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణకు ఉపాధ్యాయుడు కాసర్ల నరేష్ రావు అందజేశారు. విరాళాన్ని పాఠశాలకు తీసుకువచ్చిన ఉపాధ్యాయుడు నరేష్ రావును అభినందించారు.కార్యక్రమలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, అక్బర్ బాషా, వందన, అక్బర్ బాషా, వందన, డాక్టర్ హాజరే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## దేశ ప్రధాని మోడీ కి పాలాభిషేకం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో మంగళవారం లో రాజంపేట బీజేపీ మండల అధ్యక్షుడు సావు సాని సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ.నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాల పైన పన్ను 18%, 12% నుంచి, 5%, 0% మేర భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించింది కేంద్రంలోని శ్రీ నరేంద్ర మోదీ సర్కారు. అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పని చేస్తున్న నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.దేశ ప్రజల కోసం నిత్యావసర సరుకులపై పన్ను భారాన్ని తగ్గించి, వారికి ప్రధాని మోదీ పండుగ కానుక ఇస్తే... దీనివల్ల దేశం నష్టపోతోంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం సిగ్గు మా లిన వాదన ఇంకొకటి లేదు అని అన్నారు ప్రపంచ దేశాలు ఆంక్షలకు, అధిక పన్ను కు భయపడుతుంటే.వాటన్నటినీ బేఖాతరు చేసి. దేశ ప్రజలపై పన్ను భారం తగ్గించిన ధైర్యంగల దేశం భారతదేశం.. దమ్మున్న నాయ కుడు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు అని ఈ సందర్భంగా తెలియచే సారు..ప్రపంచ దేశాల్లో నిత్యావసర వస్తువులు గగనాన్ని అంటుతున్నా.. పన్ను భారంతో తమ ప్రజల వెన్ను విరుస్తున్నా.. దేశ ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశం తో GST ని తగ్గించిన ఒదుకు కామారెడ్డి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ గంగారెడ్డి. సీనియర్ నాయకులు పిట్ల శీను. మండల్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ పిట్ల నవీన్. గ్రామ అధ్యక్షులు కుమ్మరి రమేష్. రాజిరెడ్డి. సాయిరెడ్డి. బూత్ అధ్యక్షులు బాలయ్య. సంజీవరెడ్డి. రాజిరెడ్డి. సంతోష్ కుమార్ .బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**సూర్య మాక్లూర్**



మండలంలోని చిక్లీ గ్రామానికి చెందిన ఎల్లగొని రవి అనే లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా లబ్దిదారుడు సీఎం రేవంత్ రెడ్డికి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర్, షబ్బీర్, బోజన్న,మహేష్, కాశీరాం, అశోక్,బుచ్చన్న పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పరిశీలన

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం మంచిప్ప పెద్ద చెరువు పరిసరాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులను ఎత్తి వేయడానికి అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు శిక్షణ కలెక్టర్ కరోలిన్ చింగ్తయన్ మావి చెరువు పరిసరాల్లోని డంపింగ్ యార్డును పరిశీలించారు. అనంతరం అనువైన స్థలాల కోసం భైరపూర్ అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది స్థలానికి రాకపోవడం పై అరా తీయగా వారంతా వేతనాలు రావడం లేదని జిల్లా పాలనాధికారి కలవడానికి వెళ్లినట్లు తెలిసింది.

## ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (న్యూ కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. అంతకుముందు వర్ని చౌరస్తాలో గల కాళోజీ విగ్రహానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ అంకిత్, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**- కౌసల్యాదేవి ఫౌండేషన్ అధ్యక్షుడు**

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, కౌసల్యా దేవి ఫౌండేషన్ అధ్యక్షుడు పెద్దబచ్చాగారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, విద్యార్థుల కోసం తనవంతుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, కౌసల్య ఫౌండేషన్ సభ్యులు శంకర్, దప్పు రవి, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు

## పి ఎం సురక్ష భీమా యోజన చెక్ పంపిణి

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండలం దొంకల్ గ్రామానికి చెందిన ఓల్లెపు సురేష్ కు మంజూరైన పీఎం సురక్ష బీమా యోజన చెక్కును మంగళవారం ఎస్బిఐ మేనేజర్ సిబ్బంది చేతుల మీదుగా అందజేశారు. మూడు నెలల క్రితం పొలం పని చేస్తుండగా కరెంటు షాక్ కొట్టి సురేష్ మరణించాడు. విషయాన్ని సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ స్థానిక బ్యాంకు మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో రికార్డులను పరిశీలించారు. మృతునికి బీమా సౌకర్యం ఉండడంతో అన్ని వివరాలు పరిశీలించిన బ్యాంక్ అధికారులు నామిని భార్య ఓల్లెపు రాజమణి కి 2 లక్షల చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, 18 నుండి 70 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, పథకాలలో చేరి లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ వినోద్, డి. సుధాకర్ మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షరాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**సూర్య- బిక్కనూర్**



అక్షరాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్ చెప్పారు. మంగళవారం మండలంలోని జంగంపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన ముదాం స్వామి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు తీసు కోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అతడితో పాటు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని హిమాచల్ ప్రదేశ్ లో 99 శాతం అక్షరాస్యతా సాధించిందని, మన రాష్ట్రంలో కూడా ఉపాధ్యాయులు కృషిచేసి అక్షరాస్యత శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సార్గు నరేష్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్లూరి శివలింగం అఖిలపక్ష నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాభూమి మాకు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వండి

**- మా సొంత భూమి వేరే వారికి ఎలా రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తారు**

**- పత్రికాముఖంగా సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని ప్రశ్నించిన భూ బాధితులు**

**సూర్య ఇందూర్**

సర్వే నంబరు 271/అ లో గల 22 గుంటల భూమి మా తాత, తండ్రి స్వార్జితమని అలాంటి మా భూమిని మాకు తెలియకుండా సిహెచ్ శంకర్ గౌడ్ అనే వ్యక్తికి దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చాడని, శంకర్ గౌడ్ ఇట్టి భూమిని తన కుమారుడైన లోకేష్ గౌడ్ పేరుమీద గిఫ్ట్ డిడి చేయించాడని, మా స్వంత భూమిని సదరు వ్యక్తులకు ఎలా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చాడని బాధితులు శ్రీధర్ గౌడ్, ఈశ్వర్ గౌడ్ లు ఆవేదనతో తమ గోడును మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి వెళ్లిబుచ్చారు. వివరాలలోకి వెళితే శ్రీధర్ గౌడ్ ఈశ్వర్ గౌడ్ ల




తండ్రి అయినటువంటి రామా గౌడ్ 271 /అ సర్వే నంబర్ లో 22 గుంటల భూమి తమ తాతగారైన హనుమాన్ గౌడ్ ద్వారా వార సత్వముగా వచ్చిందని, ఇట్టి భూమిని శంకర్ గౌడ్ కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి బోధన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, ఇదేమిటని ప్రశ్నిస్తే మీయొక్క 22 గుంటల భూమి బోధన్ ఆర్టీసీ భూమిలో కలిసిపోయిందని, వెళ్లి ఆర్టీసీ వాళ్లను అడగాలని చెబుతున్నాడని కానీ ఆర్టీసీ ప్రహరీ గోడ అవతలి భాగంలో ఇట్టి భూమి కలదని మాకు తెలియకుండా ఇట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్, సదరు శంకర్ గౌడ్ లోకేష్ గౌడ్ లపై చర్యలు తీసుకుని మాభూమి మాకు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ కు మెమోరాండం అందజేశామని తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.

## గ్రామాలకు పాలన అధికారులు

**- మండలానికి 14 మంది రాక**

**సూర్య- నవీపేట్**



గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసిన ఐదేళ్ల తర్వా త గ్రామాల్లోకి పాలన అధి కారులు అడుగిడనున్నారు. తాహాసిల్దార్ కార్యాలయంలో తాహాసిల్దార్ వెంకట రమణ కు మంగళవారం 14 మంది గ్రామ పాలన అధికారులు నివేదించారు. జిపిఓల నియామకం కోసం గతంలో వీఆర్వో, వీఆర్ఏ గా విధులు నిర్వహించిన వారికి రెండు సార్లు పరీక్షలు పెట్టి అర్హత సాధించిన వారిని గ్రామ పాలన అధికారులుగా నియామక పత్రాలు అంద జేశారు. రాష్ట్రంలో మొత్తం 10,954 గ్రామాలకు గాను వీఆర్వో, వీఆర్ఏ ల నుంచి 5 వేల మంది అరత సాధించారు. మిగతా గ్రామాలకు డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ప్రాతిపదికన నియమించుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసి ంది. అప్పటివరకు మిగతా గ్రామాలకు పాలన అధికారులు తాహాసి ల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న వారిని ఇంచార్జ్ గ్రామ పాలన అధికారులుగా ఆయా గ్రామాలకు పంపను న్నారు. గ్రామానికి ఒక జిపిఓ ను నియమించి కుల, ఆదాయ ధ్రువపత్రా లు, భూముల రికార్డులు, పంచనామలు, ప్రభుత్వ భూములు, చెరువులు, నీటి వనరులు, చెట్ల పరిరక్షణ సంబంధిత వ్యవహారాలలో విచారణ అధికా రాల ను వీరికి అప్పగించనున్నారు. మండలంలో మొత్తం 14 క్లస్టర్లు ఉండగా ఒక్కొక్క క్లస్టర్ కు రెండు గ్రామాల చొప్పున కేటాయించారు. 14 మంది గ్రామ పాలన అధికారులు విధుల్లో చేరినారు. మిగతా 14 గ్రామా లకు తాహాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్లను నియమించనున్నారు.

## ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం మండల కమిటీ ఎన్నిక

**సూర్య నిజాంసాగర్**

బిచ్కుంద మండల కేంద్రంలో ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. మం దుల భాస్కర్ ను బిచ్కుంద మండల ప్రధాన కార్యదర్శిగా,దర్జీ సంతోష్‌ను సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మందుల భాస్కర్, సహాయ కార్యదర్శి దర్జీ సంతోష్ మాట్లాడు తూ, ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘా న్ని బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తాను అని నాపై నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాను అని పేర్కొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి విజయ్ పాటిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్, బిచ్కుంద మండల అధ్యక్షులు షేక్ ఖయ్యుమ్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి టీ మారుతి, మండల సలహాదారు అన్సర్ గోరి, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ టి సంగమేశ్వర్, జిటియు బిచ్కుంద శాఖ దిశా నిర్దేశకులు జి సంతోష్, ఎస్ జి టి యు జిల్లా కార్యదర్శి పటేల్ హనుమంతరావు, జిటియు బిచ్కుంద శాఖ బాధ్యులు బుడ్డే సందీప్, హనుమాన్లు ఖాజా సహదేవ్ సాయిలు, కే సాయిలు తది తరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారిస్తూ, సంఘాన్ని మరింత బలపరిచేందుకు చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీ.జీ.వో.సభ్యత్వ నమోదు కార్యక్రమం

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని గిరి రాజ్ ప్రభుత్వ కళా శాలలో మంగళవారం టీ.జీ.వో.సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం, నిజామా బాద్ జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్క రిస్తూ,ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో టీ.జీ.వో. సంఘం నిర్వహించే పాత్ర ముఖ్యమైనదని,డి.ఏ. పి.ఆర్.సి. పెన్షన్,హెల్త్ కార్డ్స్, ప్రమోషన్స్, బదిలీలు,వంటి ఉద్యోగుల అనేక అంశాలపై టీ.జీ.వో. సంఘం పోరాడుతుందని అన్నారు.ఇటీవల కొందరు ఉద్యోగులకు ఇంక్రి మెంట్ విషయంలో తలెత్తిన సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీ.జీ.వో.సంఘం కార్యదర్శి సంగం అమృత్ కుమార్, మాట్లాడు తూ ఉద్యో గుల ఐక్యత వల్లనే ఉద్యోగుల హక్కులను సాధించుకోవడానికి సాధ్యమవు తుందని, అందుకోసం సంఘం యొక్క సభ్యత్వం అనేది చాలా అవసరం కాబట్టి ఈ టీ.జీ.వో.సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తు న్నామని అన్నారు.టి.జి.ఓ.అర్బన్ ప్రెసిడెంట్ డాక్టర్ దండు స్వామి ఆధ్వ ర్యంలో జి.జి కళాశాలలో నమోదు కార్యక్రమంను నిర్వహించడ మైనది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్ మోహన్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం,కోశాధికారి దేవి సింగ్,చందర్,భరత్ రాజ్,జయ ప్రసాద్, ముత్తెన్న,చంద్ర శేఖర్, రాజేష్,రాహుల్, వేణుగోపాల్, బాలామణి, ఉమా కిరణ్, అనసూయ,లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి,తదితర అధ్యాపకులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## టీజీ సిపిగెట్ -2025ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సులలో ప్రవేశాలకు సంబంధించి టిజి సిపిగెట్ -2025 సోమవారం రోజు వెలువడిన సిపి గెట్ ఫలితాలలో ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఆయా విభాగాలలో సత్తా చాటారు.కెమిస్ట్రీ విభాగంలో కే.అరుణ్ ఐదవ ర్యాంకు సాధించి అవురా అనిపించారు హిందీ విభాగంలో నిఖిల్, సూర్యవంశీ అజయ్, ఆర్కియాలజీ విభాగంలో జి. అనిల్, జువాలజీ విభాగంలో జల్ల దీపిక ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య, ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించి శాలువాతో ఘనంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో జి. మానస , డాక్టర్ జి.శ్రీనివాసరావు రాజశ్రీ, శారద, శ్రీనివాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం గ్రామపంచాయతీ ఎదుట మహిళల ఆందోళన

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ఇందిరా నగర్ కాలనీకి చెందిన మహిళలు, కాలనీ వాసులు మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. కాలనీకి సంబంధించిన పైప్ లైన్ గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు దెబ్బ తినడంతో అప్పటినుండి త్రాగునీరు రావడంలేదని, వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి తాగునీటిని అందించాలని పంచాయతీ సిబ్బ ందికి వినతి పత్రం సమర్పించారు.

## కాళోజీ కి ఘన నివాళి

**సూర్య బాన్సువాడ రూరల్**



పుట్టుక నీది.. చావు నీది.. బతకంత దేశానిది అని ధర్మాన్ని ఎలుగెత్తి చాటిన మానవతావాది ప్రజాకవి కాలోజీ నారాయణ రావు జయంతి వేడుకలను బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సి పల్ కమిషనర్ శ్రీహరి రాజు మాట్లాడు తూ కాళోజీ ఒక రచయితగా, తెలం గాణ ఉద్యమకారుడిగా తన అక్షర చుక్కలతో లక్షలాది మంది ఉద్యమకా రులను తయారుచేసి నిజాం ప్రభుత్వా నికి వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమ కారుడ ని,ఇలాంటి మహనీయుని ఆదర్శంగా తీసుకుని, ఆయన అడుగు జాడల్లో నడువాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో ఎస్ హెచ్ ఎస్ శిక్షణా కార్యక్రమం

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వచ్ ఏవం విద్యాల య రేటింగ్ పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న వసతులు వాటి వినియోగం వాటిని ఆన్లైన్ లో పొందుపరచుట గూర్చి మండలం లోని ప్రధాన ఉపాధ్యాయులు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిం దని తెలిపారు. ఇట్టి శిక్షణ మాస్టర్ ట్రైనర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యయురాలు కమల మరియు వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## 58 వ సారి రక్తదానం చేసిన ముసర్ల శ్రీకాంత్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ఆడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మంగళవారం అత్యవసర పరిస్థితుల్లో ఓ మహిళకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రౌతు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలం హన్మాజిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగ ళవారం డిప్యూటీ డి ఎం హెచ్ వో విద్యా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది విధి నిర్వా హణ, రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, రోగుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వైద్యసేవలు అందిం చాలని సూచించారు. అలాగే ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

# ప్రశ్నించే గొంతుక కు ఆదర్శం కాళోజి

**-తెరవే ఆధ్వర్యంలో కాళోజి జయంతి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రశ్నించే గొంతుకకు ఆదర్శం కాళోజి అని ధిక్కార స్వరంగా తెలంగాణ ప్రజల భాషను ప్రపంచ భాషగా చేసిన ధైర్యశాలి కాళోజీ తన రచనల ద్వారా తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచి బలహీనుని ధైర్య కవచంగా నిలబడ్డాడని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. కామారెడ్డిలో మంగళవారం రోజునప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం తెరవే కామారెడ్డి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో కాళోజి జయంతిని నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి రాజన్న తెరవే ప్రతినిధులు



ప్రజా కవి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తె రవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజి జీవితం కవులందరికి ఆదర్శప్రాయం అన్నారు. పుట్టుక నీది చావు నీది బతుకంతా సార్ నమస్తే సార్ దేశానిది అని ఎలుగెత్తి చాటి సమాజంలో చైతన్యం నింపిన ప్రజా కవి కాళోజి ఆనాటి సమాజంలో ప్రశ్న ఆయుధంగా చేసుకుని సమాజ సంస్కరణకు పూనుకున్న మహా వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి రాజన్న తెరవే ప్రధాన కార్యదర్శి అల్లి మోహన్ రాజ్ శ్యామ్ కుమార్ మౌర్య కాసర్ల రామచంద్రం మంద పీతాంబర్ తిరుపతిరావు శేషారావు నాగభూషణం సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు అంతిరెడ్డిప్రభాకర్ నారాయణరావు రాములు తిరుపతి రెడ్డి రామ్మోహన్ రాజేశం సాయిలు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ (ఎ) కళాశాల, కామారెడ్డి తెలుగు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ప్రజాకవి జయంతి ఉత్సవాన్ని" ఘనంగా నిర్వాహించారు. ఈ సమావేశానికి హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాకవిగా, ప్రశ్నించే కవిగా పేరొందిన కాళోజి నారాయణరావు నుంచి నేటితరం విద్యార్థులు సమాజంలోని సమస్యలపై ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. కిష్టయ్య మాట్లాడుతూ తెలంగాణ భాష, మాండలికం, సంస్కృతులను తన రచనల ద్వారా చాటిన కాళోజి నారాయణరావు జయంతిని "తెలంగాణ భాషా దినోత్సవం'గా జరుపుకుంటున్నారని తెలియజేశారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. పి. విశ్వప్రసాద్ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొలిపి, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం ఇవ్వగలిగినవాడే కవి అనీ, ప్రజా సమస్యలపై తన రచనల ద్వారా అలుపెరుగని పోరాటం చేసి కాళోజి నారాయణరావు ప్రజాకవిగా పేరొందాడన్నారు. IQAC కో-ఆర్డినేటర్ డా. జయప్రకాశ్ మాట్లాడుతూ ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లను కదలికను చేసేలా తన రచనలతో చైతన్యం కలిగించాడన్నారు. హిందీ విభాగ అధ్యక్షులు డా. జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలోని అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసి జైలులో పాల్గొన్నడన్నారు. ఈ సమావేశంల, తెలుగు అధ్యాపకులు కె. రవి కుమార్, జి. మల్లేష్, ఎన్. ఆంజనేయులు, బి. మహేష్, హిందీ విభాగ అధ్యాపకులు డా. బాలాజీ మరియు విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రానికి చెందిన శివ కుమార్ శివతాండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి మంగళ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత ంగా తీర్చిదిద్దాలని సూచిం చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడంతో పాటు అంకితభా వంతో పనిచేసినప్పుడే ఇలాంటి గుర్తింపు లభి స్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ లెక్చరర్ కు ప్రశంశలు

**- దంపతులు ఇరువురికి ప్రశంశలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆగస్టు29 వ్యావహారిక బాషా పీతమహుడు గిడుగు రామూర్తిపంతులు జయంతి సందర్భంగా శ్రీ శ్రీ కళావేధి కా అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఐ ఎస్.ఓ గుర్తింపు పొందిన సాహితి సంస్థ తేనెలోలుకు తెలుగు బాషా అనే అంశంపై నిర్వహించిన కవిత పోటీలో కామారెడ్డి జిల్లాకు చెందిన దంపతులు శేషారావు లెక్చరర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల దోమకొండ, లింగాపూర్ అంగన్వాడీ టీచర్ ఉమారాణి దంపతులకు ఆ సంస్థ ప్రతినిధులు అభినందించి ప్రశంశ పత్రం అందచేశారు.

## విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్**

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కామారెడ్డి, లో మంగళవారం మహిళా సాధికారత విభాగానికి, పూర్వ విద్యార్థి డి అరుణ పీవీ నరసింహం రెండు కుట్టుమిషన్లను మంగళ వారం రోజున బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్ మాట్లాడు తూ డాక్టర్ కే విజయ్ కుమార్విద్యార్థినులకు గతంలో టైలరింగ్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించామని, దానిని కొనసాగించడంలో ఈకుట్టు మెషిన్లు ఖచ్చి తంగా ఉపయోగపడతాయని, విద్యార్థులు ఎంటర్ ప్రేయర్స్ గా మారతారని తెలియజేశారు. పూర్వ విద్యార్థి డి. పద్మ పీవీ నరసింహా రావు మాట్లాడు తూ కళాశాలకు మిషన్లను ఇచ్చే అవకాశం లభించినం దుకు తమకు ఆనందంగా ఉందని, విద్యార్థినులు చక్కగా కుట్టు నేర్చుకుని తమ కాళ్లపై తాము నిలబడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే. కిష్టయ్య , పీవీ నరసింహారావు , డాక్టర్ శ్రీనివాస్, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ శ్రీవల్లి, అధ్యాపకులు స్వాతి, శ్రీలత ,రమణ, వెన్నెల మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి చైర్మన్ రాజీనామా

**సూర్య- నవీపేట్**



నాళేశ్వర్ గ్రామానికి చెందిన బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మగ్గరి హన్మాండ్లు మంగళవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పోస్టు ద్వారా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మా నాయకురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం బాధాకరమని, కవితకు బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అన్యాయానికి నిరసనగా తాను రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ గత కొన్ని సంవత్సరాలు కవిత సేవలను వినియోగించుకొని, ఆమెపైనే కుట్రలు, కుతంత్రాలు చేస్తూ అణగదొకుతూ వచ్చిందని అన్నారు. కవిత తోనే తన రాజకీయ ప్రయాణం అని తెలిపారు.

## వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**-ఏఎన్ఎం హేమలత**

**సూర్య- బిక్కనూర్**



వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఆరోగ్య ఉపకేంద్ర ఏఎన్ఎం హేమలత చెప్పారు. మంగళవారం ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మండల వైద్యాధికారి హేమీమా ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు, ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి మందులను పంపిణీ చేస్తున్నట్లు ఆమె వివరించారు. వైద్య శిబిరాలను ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## మొరం తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు

**సూర్య- నవీపేట్**



ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రాత్రి పగలు తేడా లేకుండా వందల టిప్పులు అక్రమంగా మొరం తరలిస్తున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులే మొరం తవ్వకాలను అడ్డుకున్నారు. మండలంలోని నాగేపూర్ శివారు గుట్ట ప్రాంతంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం గ్రామస్తులే జెసిబి, టిప్పర్లను అడ్డుకొని, ఘటన స్థలంలోని టెంట్ వేసుకొని ఆందోళన చేపట్టారు. కొంతకాలంగా సాగుతున్న మొరం అక్రమ తవ్వకాలను అధికారులు అడ్డుకొని మొరం తవ్వకాలకు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవం

**సూర్య మాక్లూర్**



తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని దాస్ నగర్ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ కాళోజీ స్ఫూర్తిని అందరూ స్వీకరించాలన్నారు. తెలంగాణ భాష యాసను పరిరక్షించడానికి కృషి చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ

**సూర్య- నవీపేట్**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు ఎస్సీ, బీసీ హాస్టల్లో విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులను మంగళ వారం పంపిణీ చేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్ మాట్లాడుతూ.. ముందుగా వడ్డీ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేదల పెన్నిధిగా కొనసాగుతూ ప్రజా సేవలో ముందుండే ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉంటూ ముం దుకు సాగుతూ ఉన్నత పదవులు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో మైసరాద, పిల్లి శ్రీకాంత్, రాజేందర్ గౌడ్, భూషణ్, రాజశేఖర్, శ్రీనివాస్ గౌడ్, గణేష్, రాము, ఆనంద్, లక్ష్మణ్, వీరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలోని లింగమయ్య గుట్ట ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని మంగళవారం సిపిఎం డిమాండ్ చేసింది. ఇందిరమ్మ కాలనీలో సర్వే నిర్వహించిన సిపిఎం బృందం దృష్టికి పలు సమస్యలను కాలనీవాసులు తీసుకొచ్చారు. ప్రధానంగా తాగునీరు, విద్యుత్ స్తంభాలు, అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. మురికి కాలువలను సకాలంలో తీయకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధుల బారిన పడ్డ సందర్భాలు ఉన్నాయని కాలనీవాసులు తెలియజేశారు. ఈ సమస్యలను వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దేవేందర్ సింగ్, ఓగుల వసంత్, మహబూబ్, సావిత్రి, శివ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు

## - లైన్స్ క్లబ్ కు అభినందించిన ఆర్డిఓ పార్థసింహారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం స్థానిక తహసిల్ కార్యాలయం ఆవరణలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు భారీ వర్షాలకు ఇల్లు కోల్పోయిన వారికి , ఆర్డిఓ పార్థ సింహారెడ్డి చేతుల మీదుగా బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో పార్థ సింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నడూ చూడని భారీ వర్షాలకు వరదలు పోటెత్తడంతో బాధితుల ఆర్తనాథాలతో ఘోషించింది ఏటు చూసిన బాధితుల రోదనలు మిన్నంటాయి. ఇలా జల ప్రళయం రావడంతో పంట పొలాలు కొట్టుకపోయి ఇల్లు కూలిపోయి అత్యంత దయనీయ పరిస్థితుల్లో బాధితులు ఉండడం తో



స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషకరం. అందులో భాగంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాధితులకు ఇల్లు కూలిపోయిన బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో కొంత ఉరటం ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం లైన్స్ క్లబ్ గవర్నర్ సంజీవరెడ్డి తదితరులు మాట్లాడారు బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని అన్నారు ఎన్నడు లేని విధంగా మన తెలంగాణ ప్రాంతంలో కామారెడ్డి జిల్లా మెదక్ జిల్లాలో అతివృష్టి తో బాగా లేక వాతావరణం నెలకొన్నడంతో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి నడుం బిగించిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో , మున్సిపల్ కమిషనర్ మహేష్ , డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, గిర్దవార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ ఆయా వార్డు ఇన్చార్జులు, అంజన్న, సూర్య వర్ధన్, గంగాధర్, సుజాత, కాశీరాం, మున్సిపల్ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### - ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్

**-అంగన్వాడి టీచర్, ఆయలకు యూనిఫాంల పంపిణీ**

**సూర్య,లింగంపేట్**



వసతి గృహాల విద్యార్థుల కు మెరుగైన విద్యను అందించాలని ఎల్లారెడ్డి నియో జకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ వార్డెన్లకు సూచించా రు.ఆయన మంగళ వారం లింగంపేట్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి హాస్టల్ అడ్వైసరి సమావే శానికి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అన్నారు. వార్డెన్లు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరి ంచేలా చూడాలని సూచిం చారు. వసతి గృహాల అభివృద్ధి కోసం కావాల్సిన నిధులు తీసుకురావ డానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు,ఆయలకు ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్,కామారెడ్డి ఐసిడిఎస్ పిడి ప్రమీల,ఎల్లారెడ్డి ఇంచార్జ్ సిడిపిఓ స్వరూప రాణి,అసిస్టెంట్ సిడిపిఓ ప్రసన్న ల చేతుల మీదుగా యూనిఫాంలు పంపించేశారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పార్థ సింహారెడ్డి,ఎల్లారెడ్డి ఏఎంసి చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు, మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి,తహసీల్దార్ సురేష్,ఎంపీడీవో నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్, ఎంపీఓ మలహరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, హాస్టల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు,ఐసిడిఎస్ సూపర్వైజర్లు లత,హారితి, ఈశ్వరి,వినోదిని, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పించిన అర్ డి ఓ పార్థ సింహారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మంగళ వారం అర్ డి ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆర్డీవో పార్థ సింహా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, కాళోజీ నారాయణరావు అని అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు అని అన్నారు తెలంగాణ మాండలికంలో సామా జిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణ రావు అని, ఆయన సేవలను గుర్తించి ప్రభు త్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటి ంచి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావిత రాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయా అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలోని ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమా స్రిక తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా కేంద్రంలోని ఎలక్షన్ గోడౌన్ ను పరిశీలించారు. ఈసం దర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్షన్ గోడౌన్ లో ఈవీఎంలను భద్రపరి చిన గదులను తెరిచి ఇవియం బాక్సును పరిశీలించి మళ్లీ గదులను సీల్ చేశారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాక్షి తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లో రక్షణ చర్యలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించ డం జరిగిందని, అన్ని రక్షణ చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయ ని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, ఎలక్షన్ డిటీ అనిల్, రాజకీయ పార్టీల ప్రతినిధులు జాకంటి ప్రభాకర్ బిఆర్ఎస్, సంతోష్ రెడ్డి బిజెపి, కసిం అలీ టిడిపి, హరిలాల్ బిఎస్పి, శ్రీకాంత్ కాంగ్రెస్ తదితరులు ఉన్నారు.

## తెగిపోయిన చెరువు కట్టల మరమ్మతులు ఎప్పుడు చేపడుతారు

**-అధికారులు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో పంటలకు భారీ నష్టం**

**-మండిపడ్డ బారాస నేతలు జలంధర్ రెడ్డి, ఆదిమూలం సతీష్ గుప్తా..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు మండ లాల లోని గ్రామాలలో చెరువులు కుంటలు తెగిపోయి పంటలు ముని గిపోయిన విషయం తెలిసిందే కానీ వరదలు వచ్చి 15 రోజులు గడుస్తున్నా అధికారులు కానీ ప్రజాప్రతినిధి గాని స్పందించిన దాఖలాలు లేవని ఎల్లారెడ్డి మండల పట్టణ బారాస అధ్యక్షులు జలంధర్ రెడ్డి ఆదిమూలం సతీష్ కుమార్ మండిపడ్డారు మంగళవారం వారు విలేకరులతో మాట్లాడు తూ ఇప్పటివరకు తెగిపోయిన చెరువు కట్ట లను మరమ్మతులు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకు ండా వరదలు వచ్చి 15 రోజులు గడుస్తున్న అధికారులు ఏ ఒక్క చెరువు వద్దకు వెళ్లి మరమ్మతులు చేసిన దాఖలాలు లేవని వారు ఆరోపించారు కేవలం పోచారం ప్రాజెక్టు పరిధిలో ఉన్న పటేల్ చెరువుతోపాటు అయిదా రు చెరువుల కట్టలు తెగిపో యిన అధికారులు మాత్రం ఇప్పటివరకు స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు ఇంకా పనులు చేపట్టకపోతే పంటలు చెడిపోయి భారీగా నష్టం కలుగుతుందని వారన్నారు వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని చెరువు కట్టలను మరమ్మతులు చేపట్టి రైతులను సకాలంలో ఆదుకోవాలని లేని యెడల రైతులతో మమేకమై నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు

## కాళోజికి నివాళులర్పించిన న్యాయవాద పరిషత్

**సూర్య ఇందూర్**



ప్రజల గొడవ గా గళమెత్తిన కాళోజీ హైదరాబాద్ సంస్థాన విమోచన కోసం ఉద్యమం నడిపిన కాళోజీ నారాయణ రావు ప్రజాజీ వితం ఆదర్శనీయమని న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. కాళోజీ111 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవితలు, కథలు రచించి ప్రజా ఉదయమానికి పూనాదులు వేశారని కొనియాడారు. నిజామ్ ప్రజా వ్యతిరేక పాలనకు నాటి ఉద్యమ నాయకులతో పోరుబాట నిర్మించారని తెలిపారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో కలిసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గా ఏర్పడిన నేపథ్యంలో ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ భాషకు,సంస్కృతి కి,వనరులకు జరుగుతున్న నష్టం చూసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గళమెత్తిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, వసంత్ రావు నారాయణ దాస్ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

## పోచమ్మకు ప్రత్యేక పూజలు

**సూర్య నసురుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామంలో మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, దేవతను దర్శించి తమ కుటుంబ శ్రేయస్సు కోసం, పంటలను పురుగుల బారి నుండి రక్షించమని ప్రార్థనలు చేశారు. కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ముందుండి నిర్వహిం చారు.పూజల సంద ర్భంగా గ్రామ మహిళలు ప్రత్యేకంగా అలంకరిం చిన మండపంలో దేవతకు నైవేద్యాలు సమర్పించి, హారతులుఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువత పాల్గొని పూజలను విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ,మా పంటలను పురుగుల బారి నుండి కాపాడటానికి, గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్యంగా జీవించే అవకాశాన్ని కల్పించేందుకు ఈ ప్రత్యేక పూజలు చేస్తున్నాం" అని తెలి పారు. పూజల అనంతరం ప్రసాదాన్ని అందజేసి కార్యక్ర మాన్ని ముగించారు.

## తాండూర్ గ్రామపంచాయతీలో ఘనంగా కాళోజీ జయంతి

**సూర్య,నాగిరెడ్డి పేట్,**



మండలంలోని తాండూర్ గ్రామపం చాయతీలో మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతి వేడుక లు నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక ఉద్యమకారునిగా, కవిగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నిచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివిటీ కిష్టయ్య,దేవకుమార్,నర్సాగౌడ్ షాదుల్ల, అంజయ్య, తదితరులున్నారు.

## కేంద్ర రోడ్డు రవాణా మంత్రితో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి భేటీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కేంద్రమంత్రి నితిన్ గారిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ ఘట్కారిని కలిసి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయనకు అభ్యర్థించారు. దీని పై కేంద్ర రవాణా శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి మంత్రి నితిన్ గట్కరి త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపా రు. అంతేకాకుండా కామారెడ్డి జిల్లాకు ఔటర్ రింగ్ రోడ్డు కావాలని వాటి ప్లాన్ మ్యాపులు మరియు డిపిఆర్ అంచనా వ్యయం చేయించడం జరిగింది సుమారు 510 కోట్లతో 54 కిలోమీటర్ల పొడవు గల ఔటర్ రింగ్ రోడ్డు కామారెడ్డి పట్టణం చుట్టూర అవసరం ఉందని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తెలిపారు.

# ప్రశ్నించే గొంతుక కు ఆదర్శం కాళోజి

## -తెరవే ఆధ్వర్యంలో కాళోజి జయంతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రశ్నించే గొంతుకకు ఆదర్శం కాళోజి అని ధిక్కార స్వరంగా తెలంగాణ ప్రజల భాషను ప్రపంచ భాషగా చేసిన ధైర్యశాలి కాళోజీ తన రచనల ద్వారా తెలంగాణ సమాజాన్ని చైతన్యప రిచి బలహీనుని ధైర్య కవచంగా నిలబడ్డాడని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. కామారెడ్డిలో మంగళ వారం రోజునప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం తెరవే కామారెడ్డి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో కాళోజి జయంతిని నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి రాజన్న తెరవే ప్రతినిధులు



ప్రజా కవి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తె రవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజి జీవితం కవులందరికి ఆదర్శ ప్రాయం అన్నారు. పుట్టుక నీది చావు నీది బతుకంతా సార్ నమస్తే సార్ దేశానిది అని ఎలుగెత్తి చాటి సమాజంలో చైతన్యం నింపిన ప్రజా కవి కాళోజి ఆనాటి సమాజంలో ప్రశ్న ఆయుధంగా చేసుకుని సమాజ సంస్కరణకు పూనుకున్న మహా వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి రాజన్న తెరవే ప్రధాన కార్యదర్శి అల్లి మోహన్ రాజ్ శ్యామ్ కుమార్ మౌర్య కాసర్ల రామచంద్రం మంద పీతాంబర్ తిరుపతిరావు శేషారావు నాగభూ షణం సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు అంతిరెడ్డిప్రభాకర్ నారాయణరావు రాములు తిరుపతి రెడ్డి రామ్మోహన్ రాజేశం సాయిలు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ (ఎ) కళాశాల, కామారెడ్డి తెలుగు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ప్రజాకవి జయంతి ఉత్సవాన్ని" ఘనంగా నిర్వాహించారు. ఈ సమావేశానికి హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాకవిగా, ప్రశ్నించే కవిగా పేరొందిన కాళోజి నారాయణరావు నుంచి నేటితరం విద్యార్థులు సమాజంలోని సమస్యలపై ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. కిష్టయ్య మాట్లాడుతూ తెలంగాణ భాష, మాండలికం, సంస్కృతులను తన రచనల ద్వారా చాటిన కాళోజి నారాయణరావు జయంతిని "తెలంగాణ భాషా దినోత్సవం'గా జరుపుకుంటున్నారని తెలియజేశారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. పి. విశ్వప్రసాద్ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొలిపి, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం ఇవ్వగలిగినవాడే కవి అనీ, ప్రజా సమస్యలపై తన రచనల ద్వారా అలుపెరుగని పోరాటం చేసి కాళోజి నారాయణరావు ప్రజాకవిగా పేరొందాడన్నారు. IQAC కో-ఆర్డినేటర్ డా. జయప్రకాశ్ మాట్లాడుతూ ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లను కదలికను చేసేలా తన రచనలతో చైతన్యం కలిగించాడన్నారు. హిందీ విభాగ అధ్యక్షులు డా. జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలోని అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసి జైలులో పాల్గొన్నడన్నారు. ఈ సమావేశంల, తెలుగు అధ్యాపకులు కె. రవి కుమార్, జి. మల్లేష్, ఎన్. ఆంజనేయులు, బి. మహేష్, హిందీ విభాగ అధ్యాపకులు డా. బాలాజీ మరియు విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రానికి చెందిన శివ కుమార్ శివతాండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి మంగళ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యా ర్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత ంగా తీర్చిదిద్దాలని సూచిం చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడంతో పాటు అంకితభా వంతో పనిచేసినప్పుడే ఇలాంటి గుర్తింపు లభి స్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ లెక్చరర్ కు ప్రశంశలు

**- దంపతులు ఇరువురికి ప్రశంశలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆగస్టు29 వ్యావహారిక బాషా పీతమ హుడు గిడుగు రామూర్తిపంతులు జయ ంతి సందర్భంగా శ్రీ శ్రీ కళావేధి కా అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఐ ఎస్.ఓ గుర్తింపు పొందిన సాహితి సంస్థ తేనెలోలుకు తెలుగు బాషా అనే అంశంపై నిర్వహించిన కవిత పోటీలో కామారెడ్డి జిల్లాకు చెందిన దంపతులు శేషారావు లెక్చరర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల దోమకొండ, లింగాపూర్ అంగన్వాడీ టీచర్ ఉమారాణి దంపతులకు ఆ సంస్థ ప్రతిని ధులు అభినందించి ప్రశంశ పత్రం అందచేశారు.

## విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్**

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కామారెడ్డి, లో మంగళవారం మహిళా సాధి కారత విభాగానికి, పూర్వ విద్యార్థి డి అరుణ పీవీ నరసింహం రెండు కుట్టుమిషన్లను మంగళ వారం రోజున బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్ మాట్లాడు తూ డాక్టర్ కే విజయ్ కుమార్విద్యా ర్థినులకు గతంలో టైలరింగ్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించామని, దానిని కొనసాగించడంలో ఈకుట్టు మెషిన్లు ఖచ్చి తంగా ఉపయోగపడతాయని, విద్యార్థులు ఎంటర్ ప్రేయర్స్ గా మారతారని తెలియజేశారు. పూర్వ విద్యార్థి డి. పద్మ పీవీ నరసింహా రావు మాట్లాడు తూ కళాశాలకు మిషన్లను ఇచ్చే అవకాశం లభించినం దుకు తమకు ఆనందంగా ఉందని, విద్యార్థినులు చక్కగా కుట్టు నేర్చుకుని తమ కాళ్లపై తాము నిలబడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే. కిష్టయ్య , పీవీ నరసింహారావు , డాక్టర్ శ్రీనివాస్, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ శ్రీవల్లి, అధ్యాపకులు స్వాతి, శ్రీలత ,రమణ, వెన్నెల మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి చైర్మన్ రాజీనామా

**సూర్య- నవీపేట్**



నాళేశ్వర్ గ్రామానికి చెందిన బినోల ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షు లు మగ్గరి హన్మాండ్లు మంగళవారం బిఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పోస్టు ద్వారా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మా నాయకురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం బాధాకర మని, కవితకు బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అన్యాయానికి నిరసనగా తాను రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ గత కొన్ని సంవత్సరాలు కవిత సేవలను వినియోగించుకొని, ఆమెపైనే కుట్రలు, కుతంత్రాలు చేస్తూ అణగదొకుతూ వచ్చిందని అన్నారు. కవిత తోనే తన రాజకీయ ప్రయాణం అని తెలిపారు.

## వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**-ఏఎన్ఎం హేమలత**

**సూర్య- బిక్కనూర్**



వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఆరోగ్య ఉపకేంద్ర ఏఎన్ఎం హేమలత చెప్పారు. మంగళవారం ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మండల వైద్యాధికారి హేమీమా ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు, ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి మందులను పంపిణీ చేస్తున్నట్లు ఆమె వివరించారు. వైద్య శిబిరాల ను ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## అదనపు కలెక్టర్ కలిసిన బేడ బుడగజంగా ప్రతినిధులు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో జాయింట్ కలెక్టర్ ను కలిసి రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరుపాటి వేణు రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుశురాం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గిర్ని వెంకటి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పత్తి భాష శివ గార్ల ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకై కలిసి మాట్లాడడం జరిగినది మరియు కామారెడ్డి జిల్లాలో గోసంగి కులం వారు లేరని కేవలం బుడగజ ంగాలు మాత్రమే ఉన్నారని రాష్ట్ర గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ జెసి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ తూర్పాటి హనుమంతు మరియు జేఏసీ వైస్ చైర్మన్ తూర్పాటి యాదయ్య గగనం ముంతప్ప డీజే హెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గగనం శేఖర్ డీజే హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరువాటి శ్రీనివాస్ బి జె హెచ్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు తూర్పాటి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పాటి చిన్న కోటయ్య బి జె హెచ్ పి ఎస్ కోశాధికారి రామకృష్ణ బిజే హెచ్ఆర్ఎస్ ఉపాధ్యక్షులు గగనం వెంకట స్వామి బిజే హెచ్ఆర్ఎస్ ఐశ్వ జమ్మన్న డీజే హెచ్ ఆర్ ఎస్ గౌరవ అధ్యక్షులు మరియు కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు విభూది సాయిలు మరియు జిల్లా అధ్యక్షులు కొండపల్లి సాయిలు మరియు ముఖ్య సలహాదా రులు కళ్లెంలక్ష్మీపతి కళ్లెం రవి అల్లం పండరి అల్లం శ్రీను వివిధ గ్రామాల సంఘ పెద్దలు మరియు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

**సూర్య బాల్కొండ/ ముప్కాల్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్కాల్ లో తెలంగాణ బాషా దినోత్సవం నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్కాల్ లో ప్రజా కవి కాళోజి నారాయణరావుజయంతి తెలంగాణ బాషా దినోత్సవం పురస్కరించుకొని బాలకవి సమ్మేళనం లో ఉత్తమ కవితగానము వినిపించిన పాఠశాల విద్యార్థులకు యశస్విని సాహితీ సమితి ఆర్మూర్ వ్యవస్థాపకులు పద్యాకోకిల డా. బొచ్కర్ ఓం ప్రకాష్ అభినందన ప్రశంసాపత్రములు అందజేయనైన ది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఎం గంగారాం,కవి గణపురం రాజేందర్ ,కె దన్ పాల్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన పి. ప్రవీణ కు ఘన సన్మానం చేసిన కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం జడ్పిహెచ్ఎస్ ఎర్రపహాడ్ లో సైన్స్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పి. ప్రవీణ గత ఏడు సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థులకు ఆధునిక రీతిలో పాఠాలను బోధిస్తూ పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధిస్తూ అలానే బాసరలో ట్రిబుల్ ఐటీ లో ర్యాంక్ వచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ సైన్స్ ఫెయిర్ లో సైతం జిల్లా స్థాయిలో ఎంపిక కావడం వారి కృషికి నిదర్శనం అహర్నిశలు విద్యార్థుల కోసం పనిచేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రవీణను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం మరియు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామంలో కొనసాగుతున్న వైద్య శిబిరాలు

**సూర్య రాజంపేట**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట మండలంలోని అన్ని గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించామని మండల వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి అన్నారు. మంగళవారం పొందుర్తి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించే అవసరమైన వారికి మందులు పంపిణీ చేశామని తీవ్ర జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్ష చేపడుతున్నాను వర్షాకాలంలో నేపథ్యంలో సీజన్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత. సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్. గంగామణి. ఏఎన్ఎం చంద్రకళ. ఆశలు కార్యకర్తలు పాల్గొన్నారు...

## కోట దుర్గమ్మ ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య బాన్సువాడ రూరల్.**

బాన్సువాడ పట్టణంలోని కోట దుర్గమ్మ ఆలయ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పద్మ నరేష్, గౌరవ అధ్యక్షుడిగా చిదుర శివకుమార్, ఉపాధ్యక్షుడిగా బుడాల సాయిలు, కార్యదర్శిగా దాసరి బాలకృష్ణ, జాయింట్ సెక్రటరీగా శ్రావణ్ కుమార్, కోశాధికారిగా పత్తి మహేందర్, సహాయ కోశాధికారిగా నవీన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మాజీ గౌరవ అధ్యక్షులు పత్తి శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు గంగాధర్, రాజా, ఉప్పరి లింగం తదితరులు పాల్గొన్నారు.